క్లుప్తంగా

108 వాహనం తనిఖీ



వైద్య పరికరాలను పరిశీలిస్తున్న దృశ్యం

గార: మండలంలోని 108 వాహనాన్ని జిల్లా డివిజనల్ అధికారి ఎల్.నవీన్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనంలోని పలు వైద్య పరికరాలు, రికార్డులను పరిశీలించారు. అత్యవసర కాల్స్ వచ్చినప్పుడు తొందరగా స్పందించాలని, ప్రజలకు ఉత్తమ సేవలందించాలని కోరారు. రికార్డుల నిర్వహణ, సమయ పాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టెక్నీషియన్ బి.విశ్వేశ్వరరావు, పైలట్ డి.రవికుమార్ పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మాక్ పోలింగ్



మాక్ పోలింగ్‌లో విద్యార్థులు

శ్రీకాకుళం అర్బన్: బలగ హడ్కో కాలనీ గ్రంథాలయంలో లైబ్రేరియన్ పి.ఉగ్రసేన, బాల కథా నిలయం అధ్యక్షుడు, లయన్స్ క్లబ్ సభ్యుడు బోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈవీఎం నమూనా, పీఓ, ఏపీఓ, ఓపీఓ, పోలింగ్ ఏజెంట్లు, ఓటరు చూపుడు వేలిపై చుక్క పెట్టే విధానం తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులు ఓటర్ల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సహాయ సిబ్బంది కె.అనిత, విద్యార్థులు కె.నందిని, బి.లత, రమ్య, డి.మేఘన, కె.నంద కిషోర్, హర్షవర్ధన్, యామిని, నవ్యశ్రీ పాల్గొన్నారు.

జరజాంలో దంత వైద్య శిబిరం



దంతాలను పరీక్షిస్తున్న డాక్టర్ రేఖ

ఎచ్చెర్ల క్యాంపస్: జరజాం గ్రామంలో కోమలి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం దంత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పైడి రేఖ, సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పలువురిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు.

ట్రిపుల్ఐటీ సముదాయం



ఎచ్చెర్ల.. అంతా మెచ్చేలా

- పారిశ్రామికరంగానికి నిలయం
- నియోజక వర్గం: ఎచ్చెర్ల
- మండలాలు: ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, జి.సిగడాం
- నియోజకవర్గం ఏర్పడిన సంవత్సరం: 1967

నిండుగా పరిశ్రమలు. మెండుగా మత్స్య సంపద. ఎటు చూసినా విద్యా సంస్థలు.. కలగలిపి ఎచ్చెర్ల. శ్రీకాకుళం జిల్లా రూపురేఖలు సమూలంగా మార్చగల సత్తా ఉన్న నియోజకవర్గమిది. అత్యంత కీలకమైన పైడిభీమవరం పారిశ్రామిక వాడ ఈ నియోజకవర్గానికి మణిహారం. జిల్లా కేంద్రానికి అత్యంత చేరువలో ఉండే ఈ ప్రాంతం రాజకీయంగా కూడా ప్రభావం చూపగలదు. –ఎచ్చెర్ల క్యాంపస్

● భౌగోళిక స్వరూపం

ఎచ్చెర్ల నియోజకవర్గంలో 20 కిలో మీటర్ల మేరకు సముద్ర తీరం విస్తరించి ఉంది. ఈ ప్రాంతంలో చేపలవేట ఆధారంగా మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారు. పైడిభీమవరంలో పారిశ్రామిక సెజ్ ఉంది. మొత్తం 35 వరకు పరిశ్రమలు ఇక్కడ ఉన్నాయి. జిల్లాలో తలసరి ఆదాయంలో ఎచ్చెర్ల ముందువరుసలో ఉంది. పైడిభీమవరంలోని అరబిందో, రెడ్డీస్ పరిశ్రమల్లోనే 18 వేల మంది ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నారు. మరోపక్క పెద్ద విద్యాసంస్థలు సైతం ఎచ్చెర్ల నియోజకవర్గంలోనే ఉన్నాయి. ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో 250 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఎస్.ఎం.పురంలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ట్రిపుల్ ఐటీ)లో 700 మంది వరకు ఉద్యోగులు పనిచేస్తున్నారు. మరోపక్క ప్రైవేట్ రంగంలో సంతసీతారాంపురంలో సైక్ వ్యవసాయ కళాశాల, ఎచ్చెర్ల శ్రీ వెంకటేశ్వరా గ్రూప్ కళాశాలలో ఇంజినీరింగ్, ఫార్మసీతో పాటు ఇతర కోర్సులు, చిలకపాలెంలోని శ్రీశివానీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో ఇంజినీరింగ్, ఫార్మసీ వంటి కోర్సులు, కుశాలపురంలో శ్రీకాకుళం ప్రభుత్వ పాలిటెక్నిక్, శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, ఎచ్చెర్ల సాంకేతిక శిక్షణ కేంద్రంలో స్కిల్ కాలేజ్, ఎచ్చెర్లలో ప్రభుత్వ ఐటీఐ ఇలా పలువిద్యాసంస్థలు ఉన్నాయి. ఎడ్యుకేషన్ హబ్‌గా ఎచ్చెర్ల ఉంది. ఉన్నత విద్య, సాంకేతిక విద్యా సంస్థలు ఉన్నాయి. ప్రధానంగా ఎచ్చెర్ల నియోజకవర్గం శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి అతిసమీపంలో ఉంది. అలాగే జిల్లాకు ముఖ ద్వారం పైడిభీమవరం విజయనగరం జిల్లాకు సరిహద్దు. దీంతో రియల్‌స్టేట్ రంగం సైతం ఈ ప్రాంతంలో విస్తరించింది. 25 కిలో మీటర్ల వరకు జాతీయ రహదారి 16 విస్తరించి ఉంది. వ్యవసాయం ప్రధాన జీవనాధారంగా నియోజకవర్గంలో ప్రజలు జీవిస్తున్నారు. తోటపల్లి, మడ్డువలస, నారాయణపురం ప్రాజెక్టుల నుంచి సాగునీరు అందుతుంది. 50 వేల ఎకరాల వరకు సాగుభూమి ఈ ప్రాజెక్టుల కింద ఉంది. చెరువులు, వర్షాధారం, వ్యవసాయ పంపుసెట్లు ఆధారంగా కూడా పంటలు సాగు చేస్తున్నారు. వరి, మొక్క జొన్న, కొబ్బరి ఉద్యానవన పంటలను ప్రధానంగా సాగు చేస్తున్నారు.



ఎచ్చెర్లలో స్కిల్ కాలేజ్

నియోజకవర్గ సమాచారం		
గ్రామ సచివాలయాలు	:	100
రైతు భరోసా కేంద్రాలు	:	100
ఆర్బీకేల్లో వెటర్నరీ కేంద్రాలు	:	45
వెటర్నరీ ఆస్పత్రులు	:	11
విలేజ్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లు, ఎంఎస్ఎంఈలు	:	51

● రాజకీయ స్వరూపం

ఎచ్చెర్ల నియోజకవర్గం రాజకీయంగా ప్రాధాన్యత కలిగిఉంది. 1967లో నియోజకవర్గం ఏర్పడింది. 1978 నుంచి 2004వరకు ఎస్సీలకు నియోజకవర్గం రిజర్వు అయింది. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో నియోజకవర్గం అన్‌రిజర్వుడుగా మారింది. ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం మండలాలకు జి.సిగడాం అదనంగా చేరింది. ప్రస్తుత ఎమ్మెల్యేగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గొర్లె కిరణ్‌కుమార్ కొనసాగుతున్నారు.

● టూరిజం

ఎచ్చెర్ల మండలంలోని శ్రీకాకుళం కలెక్టరేట్‌కు సమీపంలో పొన్నాడ కొండపై 57.75 ఎకరాలు సర్వే నంబర్ 86–1లో టూరిజం కోసం స్థలం కేటాయించారు. ఇస్కాన్ ఆలయం, శిల్పారామం వంటి సంస్థలకు స్థలాలు కేటాయించారు. మరో పక్క బుడగట్లపాలెం సముద్ర తీరంలో ఫిషింగ్ హార్బర్‌కు మంజూరు చేశారు. రాళ్లపేట వంటి బీచ్‌లు పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రతిపాదనలు ఉన్నాయి.

వైఎస్సార్‌సీపీ హయాంలో ఇలా..

- రూ.882 కోట్లతో అభివృద్ధి పనులు
- 1578 కోట్ల మేర సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి
- విద్యాసంస్థల ఆధునీకీకరణకు పెద్దపీట
- బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు

ఎచ్చెర్ల నియోజకవర్గం



మొత్తం ఓట్లు : 2,44,760

పురుషులు : 1,23,064

మహిళలు : 1,21,682

విశ్వసనీయతకు ..

చిరునామా వైఎస్సార్ సీపీ



శ్రీకాకుళం రూరల్: పొన్నాంలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

● ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: విశ్వసనీయతకు చిరునామాగా నిలిచిన వైఎస్సార్ సీపీకే రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. బుధవారం రూరల్ మండలం వెంకటాపురం, నైరా, పొన్నాం, నవనంబాడు, చింతాడ, దూసి, రాగోలు, బావాజీపేట, చంద్రయ్యపేట, రామనర్సయ్యపేట, గూడెం, పెదపాడు కాలనీ తదితర ప్రాంతాల్లో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.13,500 ఇస్తానని మాట ఇచ్చిన సీఎం జగన్ మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. మిగిలిన హామీలు కూడా నెరవేర్చామన్నారు. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే ప్రస్తుత పథకాలను దూరం చేసుకోవాల్సి వస్తుందన్నారు. వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖ రాజధాని అవుతుందన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి వెతలు లేకుండా చేశామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): భావితరాల భవిష్యత్ వైఎస్సార్‌సీపీతోనే సాధ్యపడుతుందని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలో వైఎస్సార్ కూడలి నుంచి సూర్యమహాల్ రోడ్డులో వైఎస్సార్ సీపీ తరపున ప్రచారం నిర్వహించారు. మండవల్లి రవి, ఊన్న నాగరాజు, సీజు, ఉట్ల శ్రీను, మహిబుల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.

● చంద్రబాబును నమ్మవద్దని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి అన్నారు. శ్రీకాకుళం నగరంలో మావూరివారివీధి వీధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కర్నే పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

● అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేయాలని కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. మంగువారితోటలో పొందూరు రమణతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గైనేడి వనిత పాల్గొన్నారు.



శ్రీకాకుళం రూరల్: నైరాలో ర్యాలీ నిర్వహిస్తున్న పార్టీ నాయకులు



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ):సూర్యమహల్ కూడలిలో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు.



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఇంటింటా ప్రచారంలో ఎం.వి.పద్మావతి

గార: తూలుగు పంచాయతీలో వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, సర్పంచ్ కొయ్యాన నాగభూషణం, ముంజేటి కృష్ణమూర్తి, పీస శ్రీహరిరావు, యాళ్ల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



గార: తూలుగులో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



గార: కొర్ని గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు మార్పు పృథ్వీరాజ్



గార: రామచంద్రాపురం పంచాయతీలో బ్యాలెట్ నమూనాపై అవగాహన



శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఇంటింటా ప్రచారంలో అంధవరపు సూరిబాబు



గార: ఎస్సీ కాలనీలో మ్యానిఫెస్టోతో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ కన్వీనర్ పీస గోపి



శ్రీకాకుళం రూరల్: రాగోలులో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన

వైఎస్సార్‌సీపీతోనే పథకాల కొనసాగింపు

ఎచ్చెర్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే వైఎస్సార్ సీపీ అభ్యర్థులనే మళ్లీ గెలిపించాలని విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కోరారు. బుధవారం లావేరు మండలం పెద్దలింగాలవలస, లావేరు, అప్పాపురం, తాళ్లవలస, మురపాక, కేశవరాయునిపాలెం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు దన్నాన రాజినాయుడు, మాజీ ఎంపీపీ గొర్లె విజయకుమార్, జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బూరాడ చిన్నారావు, బొంతు సూర్యనారాయణ, వైస్ ఎంపీపీలు లుకలాపు శ్రీను, అలుపన రమణమ్మ, బాలి శ్రీనివాసనాయుడు, లంకలపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని బెల్లాన శ్రీదేవి, గొర్లె పరిమళ కోరారు. మండలంలోని వి.ఎస్.పురం, యర్రవరం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రణస్థలం ఎంపీపీ పిన్నింటి రజనీ, జెడ్పీటీసీ టొంపల సీతారాం, నాయకులు చిల్ల వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి గురాన మానస పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలి, ఫరీదుపేట గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ, రాష్ట్ర ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బల్లాడ హేమమాలినీ రెడ్డి, సర్పంచ్‌లు బల్లాడ ఇందుమతి, కొత్తకోట పూర్ణచంద్రరావు, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, వెంకట అప్పారావు, సత్తారు గోపి, మొదలవలస సతీష్, కోటిపాత్రుని శివకుమార్, హరికృష్ణ, రామాంజులు పాల్గొన్నారు.

జి.సిగడాం: మండల పరిధిలో అన్ని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా కిరణ్, ఎంపీగా చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు.

రణస్థలం: రాష్ట్రంలోని యాదవులను గుర్తించి సముచిత స్థానం కల్పించడమే కాకుండా అభ్యున్నతికి పాటుపడిన సీఎం జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని యాదవ సేవా సంఘం సభ్యులు ముద్దాడ రాజశేఖర్, జోగ శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు పిట్టపాలెం, పున్నానపాలెం, బావరాజుపాలెంలో వైఎస్సార్‌సీపీ తరపున ప్రచారం నిర్వహించారు.



ఎచ్చెర్ల: లావేరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్



రణస్థలం: యర్రవరం ప్రచారంలో బెల్లాన శ్రీదేవి, గొర్లె పరిమళ, పిన్నింటి రజని



ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



జి.సిగడాం: దవళపేటలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రీరామమూర్తి, మహేశ్వరరావు



జి.సిగడాం:గెడ్డకంచరాంలో ప్రచారం చేస్తున్న జిల్లా మహిళా కార్యదర్శి నక్క హేమలత



జి.సిగడాం: పాలఖండ్యాంలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ కాయల రమణ, సన్యాసిరావు



రణస్థలం: బావరాజుపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న యాదవ సంఘ నాయకులు

నిత్యావసర సరుకుల వితరణ



సరుకులు అందజేస్తున్న సభ్యులు

ఎచ్చెర్ల క్యాంపస్: కుశాలపురం గ్రామానికి చెందిన అక్షయ సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం దుప్పలవలసలో 50 మంది పేదలకు బియ్యం, పప్పు తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బొడిగి మధు, సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 4 నుంచి కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ బుధవారం కూడా కొనసాగింది. 204 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.